# విజయవాడ సిటీ ట్రాఫిక్ పోలీస్

## పత్రిక ప్రకటన

## లైసెన్స్ లేకుండా వాహనములు నడుపుతున్న విద్యార్థులు మరియు యువతకు

## ట్రాఫిక్ పోలీసుల కౌన్సిలింగ్

ది.18.03.2017 ఉదయం 11.00 గంటలకు శ్రీ టి. మురళి కృష్ణ, ఎ.సి.పి., ట్రాఫిక్ డివిజన్ -1 వారు లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తున్న మరియు ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తున్న 35 మంది విద్యార్థులు, యువకులకు మరియు వారి తల్లిదండ్రులకు కే.ఎస్.వ్యాస్ ట్రాఫిక్ కంప్లెక్ష్ నందు కౌన్సెల్లింగ్ నిర్వహించినారు. ఈ కార్యక్రమం నందు డి.ఎల్.ఎం.ఆర్.ఎం. ట్రస్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీ డి. వి. రమణ రెడ్డి, శ్రీ వి. శ్రీనివాస్, ఎం.వి.ఐ., విజయవాడ మరియు పి. మురళి రామ కృష్ణ, ఇనస్పెక్టర్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్-II హాజరైనారు.

ఈ కౌన్సిలింగ్ సందర్భాముగా శ్రీ టి. మురళి కృష్ణ, ఎ.సి.పి., ట్రాఫిక్ డివిజన్ -1 మాట్లాడుతూ శ్రీ కాంతి రానా టాటా, ఐ.పి.ఎస్. డిప్యూటీ కమీషనర్ అఫ్ పోలీస్, ట్రాఫిక్ వారి అద్వార్యములో ది. 17.03.2017 సాయంత్రం విజయవాడ సిటీలోని వివిధ కళాశాలలు దగ్గర ముఖ్య జంక్షన్లలో విజయవాడ సిటీ ట్రాఫిక్ పోలీసులు వాహనములు నడుపుతున్న విద్యార్థులు మరియు యువకులపై తనికీలు నిర్వహించినారు. ఈ తనిఖిలలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనములు నడుపుతూ మరియు ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న 35 విద్యార్థులు మరియు యువకులను పట్టుకున్నారు. ఈ విద్యార్థులు ఎన్.ఆర్.ఐ. కాలేజి, నారాయణ కాలేజి, లొయోల కాలేజి, శ్రీ గాయత్రి కాలేజి, శ్రీ చైతన్య కాలేజి, గౌతం డిగ్రీ కాలేజి, మరియు ఇతర కాలేజిలలో చదువుతున్నారు. ప్రమాద నివారణ దిశగా విజయవాడ సిటీలో విద్యార్థులు మరియు యువకులపై తనిఖీలు ఫిబ్రవరి 21వ తేది నుంచి నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 925 మంది విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహనా కలిగించాము అన్నారు. విజయవాడ సిటీలో సగటున రోడ్ ప్రమాదములలో ఒకరు మృతిచెందుతున్నారని, వీరిలో టూవీలర్ రైడర్లు ఎక్కువుగా చనిపోతున్నారని తెలిపారు. మోటార్ వాహనముల చట్టం 1988 ప్రకారం సెక్షన్ 181 ప్రకారం డ్రైవింగ్ లైసెన్స్ లేకుండ వాహనము నడిపితే 500 రూపాయలు జరిమానా లేదా 03 నెలల జైలు శిక్ష విధించటం జరుగుతుందని, మైనర్ లేదా డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి వాహనము ఇస్తే సెక్షన్ 180 క్రింద వాహనం యజమానికి 1000 రూపాయల జరిమానా లేదా 03 నెలల జైలు శిక్ష విధించటం జరుగుతుందని చెప్పారు. మద్యం సేవించి వాహనములు నడపటం మోటార్ వాహనముల చట్టం 1988 ప్రకారం సెక్షన్ 185 ప్రకారం నేరమని, దీనికి 2000 రూపాయలు జరిమానా లేదా 6 నెలలు జైలు శిక్ష లేదా రెండును విదించబడును. 03 సంవత్సరముల కాలములో రెండవసారి మద్యం సేవించి పట్టుబడితే 02 సంవత్సరముల జైలు శిక్ష లేదా 3000 రూపాయలు జరిమానా లేదా రెండును విదించబడునని తెలిపారు. తమ పిల్లలు లైసెన్స్ లేకుండా వాహనం నడపటం నేరం మరియు ప్రమాదమని తల్లితండ్రులకు సూచించారు. లెర్నింగ్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వారు విధిగా డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వారి సమక్షములో డ్రైవింగ్ చేయకుంటే నేరమన్నారు. ట్రిపుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ చెయ్యరాదని, విదిగ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. వరుసగా రూల్స్ అతిక్రమిస్తున్న వారిపై ఆధర్ నెంబర్ మరియు ట్రాఫిక్ డేటా ఆధారముగా కటిన చర్యలు తీసుకుంటామన్నారు.

శ్రీ వి. శ్రీనివాస్, ఎం.వి.ఐ., విజయవాడ గారు ప్రతి వాహనదారుడు తప్పకుండ డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సురెన్స్ కలిగి ఉండి, విదిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ పొందుటకు అర్హతలు మరియు ఆన్లైన్ అప్లైచేయు విదానము వివరించారు. లైసెన్స్ సంభందిత ఆర్.టి.ఎ. అధికారుల జరిచేస్తారని, లైసెన్స్ పొందుటకు 18 సంవత్సరములు వయస్సు నిండి ఉండాలని, ట్రాఫిక్ రూల్స్, ట్రాఫిక్ సిగ్నల్స్ తెలుసి ఉండాలన్నారు.

ఈ కౌన్సిలింగ్ నందు డి.ఎల్.ఎం.ఆర్.ఎం. ట్రస్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మరియు న్యాయవాది శ్రీ డి. వి. రమణ రెడ్డి గారు పాల్గొని రోడ్ ప్రమాదము జరగకుండా తీసుకోవాల్సి జాగర్తలు మరియు రోడ్ భద్రతలో విద్యార్థులు పాత్ర గురించి అవగాహన కలిగించారు.

విజయవాడ సిటీలో ప్రతిరోజు వాహన తనిఖీలు నిర్వహిమ్చబడతాయని తెలిపారు, వాహన తనికి సమయములో, పోలీసులు వాహనములు ఆపినప్పుడు వాహనములు ఆపకుండా అధిక వేగముతో వాహనము నడిపి తప్పించుకొనే ప్రయత్నములో ప్రమాదములో గురవుతారని, వారి ప్రాణాలకే కాకుండా ప్రక్కవారి ప్రాణాలకు హాని జరుగుతుందని, పోలీసులు వాహన తనిఖి సమయములో ప్రజలు సహకరించాలని కోరినారు.

@@@